27-04-2014 ఓంశాంతి ఉదయము మురళి " అవ్యక్త బాప్‌దాదా " రివైజ్ - 25-6-77 మధువనము

# " పవిత్రత యొక్క సంపూర్ణ స్థితి "

బాప్‌దాదా విశేషించి రెండు విషయాలను పిల్లలందరిలో చూస్తున్నారు. ఆత్మ యథా యోగం, యథా శక్తి అనుసారము నిజాయితీగా, అత్యంత పవిత్రంగా ఎంతవరకు అయ్యారు ? ప్రతి పురుషార్థీ ఆత్మ తండ్రి సంబంధములో నిజాయితీ అనగా తండ్రితో విశ్వాసంగా, సత్యమైన హృదయము కలిగినవారిగా అయ్యే లక్ష్యం ఉంచుకొని నడుస్తున్నారు. కాని నిజాయితీగా అవ్వడంలో కూడా నంబరువారుగా ఉన్నారు.

1. ఎంత నిజాయితీగా ఉంటారో అంత పరమపవిత్రంగా ఉంటారు. పవిత్రంగా అయ్యేదానికి ముఖ్యమైన విషయము తండ్రితో సత్యంగా ఉండుట. కేవలం బ్రహ్మచర్యాన్ని ధారణ చేయడం పవిత్రత యొక్క ఉన్నత స్థితి కాదు. కాని పవిత్రత అనగా రియాల్టీ అనగా సత్యత. ఇలాంటి సత్యమైన హృదయం కలిగినవారే మనోభిరాముడైన బాబాకు హృదయ సింహాసనాధికారులు, హృదయ సింహాసనాధికారి పిల్లలే రాజ్య సింహాసనాధికారులుగా అవుతారు.

2. నిజాయితీ అనగా తండ్రి ద్వారా ప్రాప్తించిన ఖజానాలను తండ్రి ఆదేశము లేకుండా ఏ కార్యంలోనూ వినియోగించకూడదు. వీరినే విశ్వాసపాత్రులు అని అంటారు. ఒకవేళ మన్మతం మరియు పరమతం ప్రమాణముగా సమయాన్ని, వాక్కును, కర్మను, శ్వాసను లేక సంకల్పాన్ని పరమతం లేక సాంగత్య దోషంలో వ్యర్థంగా పోగొట్టుకుంటే స్వ చింతనకు బదులుగా పరచింతన చేస్తారు. స్వమానానికి బదులుగా ఏదో ఒక రకమైన అభిమానంలోకి వచ్చేస్తారు. ఈ విధంగా శ్రీమతానికి విరుద్ధంగా అనగా శ్రీమతానికి బదులు మన్మతం ఆధారముతో నడుస్తే వారిని నిజాయితీపరులు లేక విశ్వాసపాత్రులు అని అనరు. ఈ ఖజానాలన్నీ బాప్‌దాదా విశ్వ కళ్యాణ సేవార్థం ఇచ్చారు. ఏ కార్యార్థం ఇచ్చారో ఆ కార్యానికి బదులుగా ఒకవేళ ఇతర కార్యంలో వినియోగిస్తే తాకట్టు పెట్టబడిన వస్తువులో మోసం చేయడమే అవుతుంది. అందువలన అన్నింటికంటే గొప్ప పవిత్రతా స్థితి - నిజాయితీగా కావడం. మేము ఎంతవరకు నిజాయితీగా అయ్యామని ప్రతి ఒక్కరూ తమను తాము ప్రశ్నించుకోండి.

3. నిజాయితీ గలవారి మూడవ లక్షణము - ఎల్లప్పుడూ అందరి పట్ల శుభ భావన మరియు సదా శ్రేష్ఠ కామన ఉంటుంది.

4. నిజాయితీ అనగా సదా సంకల్పము మరియు మాట లేక కర్మ ద్వారా సదా నిమిత్తముగా, నిరహంకారిగా ఉండుట.

5. నిజాయితీ అనగా ప్రతి అడుగులో సమర్థ స్థితి అనుభవం కావాలి. సదా పవిత్ర సంకల్పములో తండ్రి తోడును, సహయోగము యొక్క చెయ్యిని అనుభవము చెయ్యాలి.

6. ఆనెస్ అనగా ప్రతి అడుగులో ఉన్నతి చెందే అనుభవం కావాలి.

7. నిజాయితీ అనగా తండ్రి ఎవరో, ఎలాంటి వారో అలా పిల్లల ముందు ప్రత్యక్షమయ్యారు. అలా పిల్లలు కూడా ఎవరు, ఎలాంటివారో అలా తండ్రి ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేయాలి. తండ్రికి అన్నీ తెలుసు కదా అని అనుకోరాదు. కానీ తండ్రి ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేసుకోవడం అన్నింటికంటే గొప్పకంటే గొప్ప సహజమైన వృద్ధి కళకు సాధనము. అనేకరకాల బుద్ధి పై గల భారాన్ని సమాప్తము చేసుకోవడానికి సరళమైన యుక్తి స్వయాన్ని స్పష్టం చేసుకోవడం. అనగా పురుషార్థ మార్గము స్పష్టం అవ్వడం. స్వయాన్ని స్పష్టతతో శ్రేష్ఠంగా తయారుచేసుకోవాలి. కాని ఏమి చేస్తున్నారు? కొన్ని చెప్తారు, కొన్ని దాచిపెడ్తారు. నేర్పరితనంతో తన కేసును అలంకరించి మన్మతం మరియు పరమతంతో ప్లానును మంచిగా తయారుచేసుకొని తండ్రి ముందు లేక నిమిత్తంగా ఉన్న ఆత్మల ముందు ప్రదర్శిస్తారు. తండ్రిని భోలానాథునిగా భావించి నిమిత్తంగా అయిన ఆత్మలను కూడా అమాయకులుగా భావించి నేర్పరితనంతో తమను తాము సత్యమైనవారిగా ఋజువు చేసుకుంటే ఫలితం ఏమవుతుంది? బాప్‌దాదా లేక నిమిత్తంగా అయిన ఆత్మలు తెలిసి కూడా సంతోషపెట్టడానికి అల్పకాలికం కొరకు అలాగే(హాజీ) అని అంటారు. ఎందుకంటే ఏ ఆత్మలో ఎంత సహనశక్తి, ఎంత ఎదుర్కొనే శక్తి ఉందో వారికి తెలుసు. ఈ రహస్యాన్ని తెలుసుకొని వారిని కోపగించుకోరు. వారిని ఇంకా ముందుకు తీసుకెళ్ళే యుక్తిని ఇస్తారు. సంతుష్టముగా కూడా చేస్తారు. కాని రహస్యంతో సంతుష్టపరచటం, హృదయపూర్వకముగా సంతుష్టపరచటంలో తేడా ఉంటుంది కదా! చతురులుగా కావాలని అనుకుంటారు కానీ అమాయకులుగా అయిపోతారు. ఎలా? కొంచెం సంతుష్టపడిపోతారు. ఓటమిని గెలుపు అని భావిస్తారు. కాని అది జన్మ - జన్మల ఓటమి, అల్పకాలిక ప్రాప్తితో సంతోషపడి తమను తాము తెలివిగలవారమని, నేర్పరులమని భావించి విజయులమనుకుంటూ కూర్చుంటారు. నేర్పరితనం అనే తెర లోపల తమకు తామే సదాకాలిక అకళ్యాణానికి నిమిత్తంగా అవుతున్నారని తండ్రికి ఇలాంటి పిల్లల పై దయ కూడా కలుగుతుంది. నేర్పరితనం అనే తెర లోపల తమకు తామే సదాకాలిక అకళ్యాణానికి నిమిత్తంగా అవుతున్నారని అయినప్పటికీ బాప్‌దాదా ఏమంటారు? డ్రామాలో వారికి శ్రేష్ఠ పురుషార్థం చేయుట రచింపబడలేదని అంటారు.

8. నిజాయితీ అంటే పునాది ఏ విషయాలను ఆధారంతోనూ ఉండరాదు. ప్రతి విషయం అనుభవం ఆధారంతో, ప్రాప్తి ఆధారంతో పునాది ఉండాలి. విషయం లేక మాట మారింది, పునాది మారింది అంటే నిశ్చయం నుండి సంశయములోకి వచ్చినట్లే ఎందుకు, ఎలా? అనే ప్రశ్నలలోకి వచ్చేశారంటే దీనిని ప్రాప్తి ఆధారం అయిన అనుభవం అని అనరు. ఇలాంటి బలహీన పునాది చిన్న విషయంలో కూడా అలజడిని ఉత్పన్నం చేస్తుంది. ఉదాహరణానికి వర్తమానంలో జరిగిన ఒక రమణీయమైన విషయాన్ని తండ్రి ముందు ఉంచుతారు. 1977 వరకు పవిత్రంగా ఉంటాము........... తండ్రి పై ఉంచి స్వయాన్ని నిర్దోషులుగా, భగవంతుని దోషిగా చేసేస్తారు కానీ పవిత్రత బ్రాహ్మణుల నిజ సంస్కారం, హద్దు సంస్కారం కాదు. హద్దు పవిత్రత అనగా ఒక్క జన్మ వరకు పవిత్రత. ఇది హద్దు సన్యాసం అవుతుంది. బేహద్ సన్యాసులకు అపవిత్రత జన్మ - జన్మాంతరాల సన్యాసము. బాప్‌దాదా పవిత్రత కొరకు ఎప్పుడైనా ఇంత సమయమని హద్దు ఏమైనా ఇచ్చారా? తండ్రితో సదా కాలం కొరకు పవిత్రత సుఖ-శాంతుల వారసత్వం తీసుకోండి అని స్లోగన్‌లో కూడా వ్రాస్తారు కదా! సమయము ఆధారంతో పవిత్రంగా ఉండటాన్ని ఎలాంటి పవిత్రతా స్థితి అని అంటారు? దీనిని బట్టి స్వానుభవంతో మరియు ప్రాప్తి ఆధారంతో పునాది లేదని ఋజువవుతుంది. ఇది నిజాయితీ పిల్లల లక్షణం

కాదు. నిజాయితీ అనగా సదా పరమ పవిత్రత. నిజాయితీపరులని ఎవరిని అంటారో అర్థమయిందా? - మంచిది.

***సదా సత్యమైన హృదయం కలిగినవారు, సత్యతా ఆధారంతో సర్వులకు ఆధారమూర్తులుగా అయ్యేవారు ప్రతి అడుగును ప్రాప్తి ఆధారంతో తమ జీవితంలో ప్రతి అడుగు వేసేవారు సదా శ్రేష్ఠ మతం, శ్రేష్ఠ గతి పై నడిచే తీవ్ర పురుషార్థులకు బాప్‌దాదా ప్రియ స్మృతులు మరియు నమస్తే.***

*అవ్యక్త బాప్‌దాదాతో వ్యక్తిగత మిలనము* – 1. స్వయాన్ని సదా విజయులుగా అనుభవం చేస్తున్నారా? మాస్టర్ సర్వశక్తివాన్ అనగా సదా విజయులు. శ్రేష్ఠ పాత్రధారి ఆత్మల స్మృతి చిహ్నం కూడా విజయ మాల రూపంలో ఉంది. కేవలం మాల అని అనరు. విజయ మాల అని అంటారు. దీనితో శ్రేష్ఠ ఆత్మలే విజయీ ఆత్మల ఋజువవుతుంది. అందువలన విజయ మాలకు గాయనముంది. ఇలాంటి విజయులు ఉన్నారా? లేక అప్పుడప్పుడు మాలలో కూర్చబడుతూ, అప్పుడప్పుడు తొలగిపోతారా?

ఏ విషయములోనైనా ఓడిపోతున్నారంటే కారణం ఏమిటో తెలుసా? ఓడిపోతున్నారంటే కారణం ఏమిటో తెలుసా? ఓడిపోవడానికి ముఖ్య కారణము స్వయాన్ని మాటి మాటికి చెకింగ్ చేసుకోరు. సమయ ప్రతి సమయము ఏవైతే యుక్తులు లభిస్తాయో వాటిని ఉపయోగించరు. యుక్తులు ఉన్నాయి కానీ సమయము గడిచిపోయిన తర్వాత పశ్చాత్తాప రూపంలో జ్ఞాపకం వస్తాయి. ఇలా జరుగుతుందంటే ఇలా చేసేవాళ్లమని,............... కనుక చెకింగ్‌లో లోపం ఉన్నందున పరివర్తన (చేంజ్) కూడా చెకింగ్ చేసుకునే యంత్రము దివ్య బుద్ధి. చెకింగ్ చేసుకొను పద్ధతి చార్టు పెట్టుకోవడం. చార్టును కూడా దివ్య బుద్ధి ద్వారానే సరిగ్గా ఉంచుకోగలరు. దివ్య బుద్ధి లేకపోతే చెడును కూడా ఒప్పుగా భావిస్తారు. ఒకవేళ యంత్రం సరిగ్గా లేకపోతే ఫలితం కూడా వ్యతిరేకంగా వస్తుంది. దివ్య బుద్ధి ద్వారా చెకింగ్ చేసుకుంటే యదార్థ చెకింగ్ ఉంటుంది. కావున దివ్యబుద్ధి ద్వారా చెకింగ్ చేసుకోండి. పరివర్తన అవుతారు. ఓటమికి బదులు గెలుపు లభిస్తుంది.

2. సదా స్వయంను నడుస్తూ, తిరుగుతూ ఉన్న లైట్ వలయం లోపల ఆకారీ ఫరిస్తా రూపంలో అనుభవం చేస్తున్నారా? ఏ విధంగా బ్రహ్మాబాబా అవ్యక్త ఫరిస్తా రూపంలో నలువైపులా సేవకు నిమిత్తంగా అయ్యారో అలాగే తండ్రి సమానంగా స్వయాన్ని కూడా లైట్ స్వరూప ఆత్మ మరియు లైట్ ఆకారీ ఫరిస్తా స్వరూపంలో అనుభవము చేస్తున్నారా? బాప్‌దాదా ఇద్దరి సమానంగా తయారు కావాలి కదా. ఇద్దరితో స్నేహం ఉంది కదా! స్నేహానికి ఋజువు సమానంగా అగుట. ఎవరితో స్నేహం ఉంటుందో వారు ఎలా మాట్లాడితే వీరు కూడా మాట్లాడతారు. స్నేహం అనగా సంస్కారం కలుపుకోవడం. సంస్కార మిలనము ఆధారంతో స్నేహం కూడా ఉంటుంది. సంస్కారం కలవకపోతే స్నేహీగా తయారు చేయవలసి ఎంత ప్రయత్నించినా తయారు కాదు.

ఇద్దరు తండ్రుల స్నేహీగా ఉన్నారా? తండ్రి సమానంగా అగుట అనగా లైట్ రూప ఆత్మ స్వరూపంలో స్థితమగుట. దాదా సమానంగా అగుట అనగా ఫరిస్తా. ఇద్దరు తండ్రులకు స్నేహానికి రిటర్న్ ఇవ్వాల్సి ఉంటుంది. స్నేహానికి రిటర్న్ ఇస్తున్నారా? ఫరిస్తాలై నడుస్తున్నారా? పంచ తత్వాలతో తయారైన అనగా మట్టితో తయారైన దేహం అనగా మట్టి తనవైపు ఆకర్షిస్తున్నదా? ఆకారీగా అయినప్పుడు ఈ దేహం(మట్టి) ఆకర్షించదు. తండ్రి సమానంగా కావటం అనగా డబల్ లైట్‌గా అగుట. ఇద్దరూ లైట్ రూపమే. ఒకరు

ఆకారీ రూపము, మరొకరు నిరాకారీ రూపము. కావున ఇద్దరి సమానంగా ఉన్నారు కదా. సమానంగా అయితే సదా సమర్థంగా, విజయులుగా ఉంటారు. సమానంగా లేకపోతే అప్పుడప్పుడు ఓటమి, అప్పుడప్పుడు గెలుపు ఇదే అలజడిలో ఉంటారు.

అచంచలంగా తయారు కావడానికి సాధనము సమానముగా తయారగుట. నడుస్తూ, తిరుగుతూ సదా తమను నిరాకారీ ఆత్మ లేక కర్మ చేస్తూ అవ్యక్త ఫరిస్తాగా భావించండి. అప్పుడు సదా సంతోషంతో పైన ఎగురుతూ ఉంటారు. ఫరిస్తాలు సదా ఎగురుతూ ఉన్నట్లు చూపిస్తారు. ఫరిస్తాల చిత్రం కూడా పర్వతం పైన చూపిస్తారు. ఫరిస్తా అనగా ఉన్నత స్థితిలో స్థితమై ఉండేవారు. ఈ దేహ ప్రపంచములో ఏది జరిగినా ఫరిస్తాలు పై నుండి సాక్షిగా ఉండి పాత్ర అంతా చూస్తూ శక్తిని(సకాశ్) ఇస్తూ ఉండాలి. శక్తిని కూడా ఇవ్వాలి. ఎందుకంటే కళ్యాణం కొరకు నిమిత్తంగా ఉన్నారు. సాక్షిగా ఉండి చూస్తూ సకాశ్ అనగా సహయోగము ఇవ్వాలి. సీటు నుండి దిగి శక్తిని ఇవ్వడం జరగదు. శక్తిని లేక సహయోగాన్ని ఇవ్వడమే నిభాయించడము. నిభాయించడం అనగా కళ్యాణం జరగాలని శక్తినివ్వాలి కాని ఉన్నత స్థితిలో స్థితమై ఇవ్వాలి. దీని పై అటెన్షన్ ఇవ్వడం. నిభాయించడం అనగా కలిసిపోవడం కాదు. కానీ నిభాయించడం అనగా వృత్తి-దృష్టితో సహయోగ శక్తిని ఇవ్వడం. అప్పుడు సదా ఏ రకమైన వాతావరణ ప్రభావంలో(వేడి)కి రారు. ఆ వాతావరణపు వేడి తగులుతున్నట్లయితే సాక్షీ స్థితిలో లేరని అర్థము చేసుకోవాలి. కార్యానికి తోడుగా కావద్దు. తండ్రికి తోడుగా కండి. ఎక్కడ సాక్షిగా కావాలో అక్కడ తోడుగా అయినట్లయితే వేడి తగులుతుంది. కావున ఇలా నిభాయించడం నేర్చుకోండి ప్రపంచము ముందు లైట్ హౌస్(దీపపు స్థంభం)గా అయ్యి ప్రఖ్యాతమవుతారు.

ఈ రోజు వాతావరణం ఎలా ఉంది? ఏ విధంగా మహారథుల మనసులో మొదట్లో ఉత్సాహం ఉండినది - " మా తోటివారిని అపవిత్రత నుండి పవిత్రతలోకి తీసుకు రావాల్సిందే " మొదట్లో ఉత్సాహం గుర్తుంది కదా! ఎలాంటి నిమగ్నత ఉండేది. అందరినీ విడిపించాలనే లగ్నం ఉండేది. శక్తిని నింపాలని లగ్నము ఉండేది. ఆదిలో మా తోటివాళ్లను విడిపించాల్సిందే, రక్షించాల్సిందే అదే ఉత్సాహం ఉండేది. ఇప్పుడు అలాంటి వాతావరణం ఉందా? నడుస్తూ, నడుస్తూనే బలహీనంగా అయ్యేవారు, కొత్త ఆత్మలు కావచ్చు, బంధనాలలో ఉన్నవారు కావచ్చు, ఇలాంటివారిని బంధనముక్తులుగా తయారుచేయాలనే తపన ఉందా? లేక డ్రామా అని వదిలిపెట్టేస్తారా? వర్తమాన సమయము మీ పాత్ర ఏమిటి? వరదానీ, మహాదానీ, కళ్యాణకారీ పాత్ర. డ్రామా అయితే ఉంది. కానీ డ్రామాలో మీ పాత్ర ఏమిటి? ఈ ప్రభావం తప్పకుండా వ్యాపించాలి. ఏ విధంగా అగ్నిమాపకదళం వారు నిప్పు అంటుకుంటుంటే ఆపకుండా ఉండలేరో అలాంటి తపన ఉండాలి. మీ తపనతో వారి రక్షణ జరగాలి. ఒకవేళ డ్రామా అని మీరు వదిలి పెట్టేస్తే లేక ఆలోచిస్తే రాజధాని స్థాపన అవుతున్నట్లయితే వారి కళ్యాణం ఎలా జరుగుతుంది? జ్ఞానవంతులైన కారణంగా ఇది డ్రామా అని జ్ఞానం ఉన్నది. కానీ డ్రామా లోపల మీ కర్తవ్యం ఏమిటి? మహారథుల తపన ఎలా ఉండాలి? ఏది వింటున్నా శుభ చింతన నడవాలి, పరచింతన కాదు. మీ శుభ చింతన వారి బుద్ధులను శీతలంగా చేస్తుంది. మీరు వదిలిపెట్టేస్తే వాళ్లు వెళ్లిపోయినట్లే. ఎందుకంటే ప్రత్యక్షంగా శక్తుల పాత్ర నిమిత్తంగా ఉంది. బాబా వెన్నముక వలె ఉంటారు. శక్తులు ఎలాంటి స్థితిలో ఉండాలి? దేవీల చిత్రాలలో రెండు విశేషతలు చూపిస్తారు. కళ్లలో దయా భావన, చేతులతో శస్త్రధారులు అనగా అసుర సంహారం చేసేవారు. మాతృ భావన అనగా దయా

భావన సంహరించే భావన కూడా ఉంటుంది. సంహరించడం అనగా వారి రాక్షస సంస్కారాలను సమాప్తి చేసే ప్లాను కూడా ఉండాలి, అంతేకాక దయా భావన కూడా ఉండాలి. నియమము మరియు ప్రేమ రెండూ బ్యాలన్స్ ఉండాలి. రెండూ తోడు తోడుగా ఉండాలి. ఏదైతే బలహీనతా అల ప్రభావం ఉన్నదో వినాశనం కారణంగా ప్రత్యక్షమయ్యిందని బలహీనత చాలా సమయము నుండి ఉంటుంది. కానీ ఇప్పుడు దాగలేదు. మొదట లోలోపల గుప్త బలహీనత నడుస్తూ ఉంటుంది. ఇప్పుడు సమయము దగ్గరకు వస్తున్నది. అందువలన బలహీనత దాగదు. రాజుగా అయ్యేవారు, ప్రజలుగా పదవి పొందేవారు, తక్కువ పదవి పొందేవారు, సేవాధారిగా అయ్యేవారు అందరూ ఇప్పుడు ప్రత్యక్షమవుతారు. అంతిమ సమయములో సాక్షాత్కారం అని ఏదైతే చెప్పారో అది ఎలా జరుగుతుంది? దానిని సాక్షాత్కారం చేయిస్తూ ఉన్నారు. ఇంతకుముందు బలహీనత లేదు. ఇప్పుడు వచ్చిందని కాదు. కానీ ఇప్పుడు ప్రఖ్యాతమయ్యే అవకాశం లభించింది. ఏ విధంగా సమాప్తి సమయములో అన్నీ రోగాలు బయటకు వస్తాయో అలా సమాప్తి సమయమైనందున ప్రతి ఒక్కరి వెరైటీ బలహీనతలు ప్రత్యక్షమవుతాయి. ఇప్పుడు ఒక ప్రభావపు అలను చూశారు. ఇంకా చాలా అలలు కూడా చూస్తారు. అతిలోకి తప్పకుండా వెళ్లాల్సిందే. అతి అయ్యి అంతమవుతుంది. లోపల ఏవైతే బలహీనతలు ఉన్నాయో, లోపల దాగవు. ఏదో ఒక రూపములో ప్రత్యక్ష రూపంలోకి వస్తాయి. కానీ మీ భావన - అందరి కళ్యాణం జరగాలని ఉండాలి. మీరు వరదానులైతే మీ ప్రతి సంకల్పము, ప్రతి ఆత్మ పట్ల కళ్యాణం గురించే ఉండాలి. ఇలాంటి అలలు ఇంకా చాలా వస్తాయి. ఒకటి సమాప్తమవుతూనే మరొకటి వస్తుంది. ఇవన్నీ మనోరంజనం(వినోదం) కలిగించు ఉపకథలు(బైప్లాట్లు) పదవులు కూడా స్పష్టం అవుతూ ఉన్నాయి. ఇవన్నీ (అవుతూనే) జరుగుతూనే ఉంటాయి. ఆశ్చర్యపడే అంకాలు కూడా జరగాలి. ఒకవైపు క్రొత్త క్రొత్త వారు పందెంలో ముందుకు వెళ్తూ కనిపిస్తారు. ఇంకొకవైపు అలసిపోయేవారు, ఆగిపోయేవారు కూడా కనిపిస్తారు. మూడవ వైపు చాలా సమయము నుండి ఉన్న బలహీనతలు కూడా ప్రత్యక్షమవుతాయి. కొత్తదేమీ లేదు. కానీ దయా దృష్టి మరియు భావన రెండూ ఉండాలి. మంచిది.

### వరదానము :- “ తండ్రి మరియు వరదాత డబల్ సంబంధము ద్వారా డబల్ ప్రాప్తి పొందు సదా శక్తిశాలి ఆత్మా భవ ”

సర్వశక్తులు తండ్రి ఇచ్చే వారసత్వము మరియు వరదాత ఇచ్చే వరదానము. తండ్రి మరియు వరదాత - ఈ డబల్ సంబంధము ద్వారా ప్రతి పుత్రుని జన్మత: శ్రేష్ఠ ప్రాప్తి(శక్తులు) లభిస్తుంది. జన్మతోనే తండ్రి బాలకుని నుండి సర్వ శక్తులకు మాలికుని(యజమాని)గా చేసేస్తారు. జత జతలో వరదాత సంబంధము ద్వారా జన్మించిన వెంటనే మాస్టర్ సర్వశక్తివంతులుగా చేసి “ సర్వశక్తివాన్ భవ ” అను వరదానమునిచ్చేస్తారు. కనుక ఒక్కరి ద్వారా ఈ డబల్ అధికారము లభించుట వలన సదా శక్తిశాలిగా అయిపోతారు.

### స్లోగన్:- “ దేహము మరియు దేహముతో పాటు పాత సంబంధ - సంస్కారాలు లేక బలహీనతల నుండి దూరమగుటే విదేహిగా అగుట ”